


# బుచ్చిరాజు కథ

ఏడిద గోపాలరావు

ఆ రెండు పల్లెలకు బుచ్చిరాజు మకుటం లేని మహారాజు. ఆయన మాటకు తిరుగులేదు. ఆయన ఐదొందల ఎకరాలకు మోతుబరి మూడంతస్తుల మేడకు ఆసామి. ఆ రెండు పల్లెల వ్యవసాయ కూలీలకు యజమాని వందెకరాలున్న వీరన్నచౌదరి. ఏభై ఎకరాలు పోరుచేసిన కరణం కామయ్య. నలభై ఎకరాల యజమాని పెద్దినాయుడు. చిన్నచిన్న కమతాలున్న బుచ్చిరాజు బంధువర్గంలోని మరో నలుగురూ ఆయనకు నమ్మినబంటు. ఆ రెండు పల్లెల పెత్తనం బుచ్చిరాజుగారిదే. ఆయన గట్టిగా కేకవేస్తే ప్రజలంతా గజగజా వణకవలసిందే.

బుచ్చిరాజుగారికి గుర్రపుస్వారీ ఇష్టం. తన తండ్రిగారి హయాంలో కొన్న గుర్రం మీద అప్పుడప్పుడు ఉంపుడుగత్తె వీరమ్మ దగ్గరకు విలాసంగా వెడుతుండేవాడు. అలాంటి సందర్భాల్లో చుట్టుపక్కల పూరి పాకల్లోని అలగాజనం బయటకొచ్చి చేతులు కట్టుకుని అతివినయంగా వంగి నిలబడి వింతగా చూస్తూండేవారు. అప్పుడు బుచ్చిరాజు గర్వం ఆకాశాన్నంటేది. తన పొలంలో పనిచేసే పడుచుల్లో కనుముక్కు-

తీరుగా వున్నవారెవరైనా కనిపిస్తే వాళ్ళను విడిచిపెట్టేవాడు కాదు బుచ్చిరాజు. బుచ్చిరాజు అకృత్యాలు తెలిసి కూడా తెలియనట్టూ, చూసికూడా చూడనట్టూ సర్దుకుపోతూండేవారు మగవాళ్ళ.

ఈ మధ్య ప్రభుత్వ విధానాలు బుచ్చిబాబుగారి అభిరుచికి, ఆలోచనలకూ ఎబ్బెట్టుగా వున్నాయి. చూస్తుండగానే రోజులు మారాయి. భూకమతాల గరిష పరిమితి ప్రకటించింది ప్రభుత్వం. ప్రభుత్వపు అండ చూసుకున్న వ్యవసాయ శ్రామికులకు, పట్టణాల్లోని కార్మికులు తమ కోర్కెల కోసం జరుపుతోన్న సమ్మెలు, ఉద్యమాలు, ఆందోళనలూ మరింత బలాన్ని ధైర్యాన్నీ ఇచ్చాయి. వారంతా ఒక్కుమ్మడిగా ఏక కంఠంతో వేతనాలు పెంచాలనీ, పనిచేసే గంటలు తగ్గించాలనీ అడిగారు.

వీలేదు పొమ్మన్నాడు బుచ్చిరాజు.

"ఐతే మేం పనికిరాం పొమ్మన్నారు" కొందరు యువకులు. "పొండి. పోయి మాడి చావండి" అని శపించాడు బుచ్చిరాజు. ఆ రాత్రి తన పరివారాన్ని ఇంటికి విందుకు ఆహ్వానించాడు బుచ్చిరాజు. డజను కోళ్ళు కోయించాడు. పట్టణంనుంచి తెప్పించిన పది సీసాల విస్కీ పోశాడు. చర్చ ప్రారంభించాడు. "ఆ అలగాజనమంతా తిరగబడ్డారు. వాళ్ళమదం అణచాలి" ప్రతిపాదించాడు.

"ఆ నారిగాడి కొడుకూ, సూరిగాడి మనవడూ వీళ్ళకు లీడర్లుకదా ! ఆ నాకొడుకుల్నిద్దర్నీ రాత్రికి సఫాచేయి సేసరిపోద్ది" అన్నాడు చౌదరి.

"ఎందుకయ్యా మర్డర్లు చేయించి ఇదివరకు పడిన ఇబ్బందులు మరిచావా? ఏమి వద్దు — సింగణ్ణీ, రంగణ్ణీ పంపి గూడేనికి నిప్పు పెట్టిద్దాం. పోయినోళ్ళు పోగా మిగిలిన నాయాళ్ళు కడుపుమాడి నీ పన్లోకి వస్తారు. వాళ్ళమదం అణుగుతుంద"ని సలహా చెప్పాడు నాయుడు.

నాయుడు సలహా నచ్చింది బుచ్చిరాజుకి. వెంటనే గేటు దగ్గర కుక్కల్లా కాపలా వున్న రంగణ్ణీ, సింగణ్ణీ పిలిచాడు బుచ్చిరాజు.

వాళ్ళిద్దరికీ నాటుసారా పోసి, "పోయి గూడెం తగలపెట్టి రండ"ని హుకుం జారీ చేశాడు. ముందు వాళ్ళిద్దరూ తెల్లబోయినా, రాజుగారి ఆజ్ఞ తప్పదనుకుని మరో అరగంటలో అంతపనీ చేసొచ్చారు. గూడెమంతా తగులబడి పోయింది. కడుపుమాడిన కూలీజనానికి రాజుగారి పొలం పనికి పోక తప్పిందికాదు. బుచ్చిరాజుగారి



"మి అమ్మాయిని పెళ్ళి చేసుకోవా లనుకొంటున్నానండి".
"ఐతే మా ఆవిడతో కలిశావా"
"కలిశానుకాని, నాకు మీ అమ్మాయే నచ్చిందండి".

హయాం మళ్ళీ వెలగసాగింది. బుచ్చిరాజు ఇప్పుడు విజృంభించి కోపంతో మరిన్ని మానభంగాలు చేసి, తన నెదిరించిన ఓ యువకుడి బుర్ర బద్దలుకొట్టాడు. శ్రామికులు తమ కోపాన్నంతా కడుపులో పెట్టుకున్నారు.

డబ్బును బేంకుల్లోవేస్తే ప్రభుత్వం ఎక్కడ స్వాధీనం చేసుకుంటుందో అన్న భయంతో బుచ్చిరాజు ఓ ఐదులక్షల రూపాయల విలువైన కరెన్సీని పెరట్లో గడ్డిగాదెకింద పదిలంగా దాచాడు. ఓ రాత్రి ఎవరు నిప్పుపెట్టారో ఏమో ఆ గడ్డిగాదె తగులబడిపోయింది. బుచ్చిరాజుగారి ఐదు లక్షలు బూడిదపాలయింది. బుచ్చిరాజుగారికి కష్టాలు ప్రారంభమయాయి. ఓ ఆగష్టు పదిహేనవ తేదీన అదే రోజునుంచి భూకమతాల గరిష్ట పరిమితి చట్టం అమల్లోకి వచ్చినట్టు ప్రకటించింది ప్రభుత్వం.

బుచ్చిరాజుగారి భూమిలో నాలుగు వందల ఎనభై ఐదు ఎకరాల భూమి ప్రభుత్వ పరమైంది. డబ్బూపోయి, భూమిపోవటంతో బుచ్చిరాజుగారి స్థితి తారుమారైంది. బుచ్చిరాజు కొన్నాళ్ళు రంగడి సింగడుచేత పొలం పనులు చేయించుకున్నాడు ఊళ్ళో ప్రజావాహిని వాళ్ళిద్దరి దేహశుద్ధి చేసి ఊళ్ళోంచి తరిమికొట్టిం విధిలేక బుచ్చిరాజే స్వయంగా అరకకట్టుకుని పొలం దున్నుకునేవాడు. ఈ దృశ్యం ప్రజలకు విడ్డూర మనిపించినా క్రమంగాఅలవాటుపడ్డారు. బుచ్చిరాజు గుర్రాన్ని ఏనాడో అమ్మివేశాడు. వందల ఎకరాలు పోగొట్టుకున్న బుచ్చిరాజుని ఉంపుడుకత్తె వీరమ్మ ఏనాడో ఒదిలివేసింది. ఆవిడ ఇంటికి ఇప్పుడు సరసుగాళ్ళంతా పబ్లిక్‌గా వెడుతున్నారు. ఆవిడ అందరికీ రేటు పెట్టేసింది.

బుచ్చిరాజు మనసు మార్చుకుని కూలీలతో సమాధానపడి, పని చేయించుకుంటాడో లేదో తెలియదుగానీ, ఇప్పుడు ఆ రెండు పల్లెల్లోనూ మకుటంలేని మహారాజులు ప్రజలే. ★

